న్యూస్‌రీల్

ఉగాది శుభాకాంక్షలు



చీరాల: తెలుగు ప్రజల ముఖ్యమైన పండుగ.. తెలుగు సంవత్సరం ఉగాది నుంచే ప్రారంభమవుతుందని, తెలుగు ప్రజలందరికీ చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఆరోగ్యాలతో ఉండాలని వారు కోరారు.

ఎనిమిది ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

వేటపాలెం: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఎనిమిది ట్రాక్టర్లను చీరాల రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ ఆదివారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. పందిళ్లపల్లి నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. ట్రాక్టర్లను వేటపాలెం స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశారు.

ఇంకొల్లు-గుంటూరుకు బస్సు

ఇంకొల్లు (చినగంజాం): ఇంకొల్లు నుంచి గుంటూరుకు బస్సులు లేని విషయమై ఆర్టీసీ అధికారులు గుర్తించి గుంటూరు ఆర్‌ఎం రవికాంత్ సాయంత్రం 5గంటలకు మరో పల్లె వెలుగు బస్సును ఏర్పాటు చేశారు. దూర ప్రాంత ప్రయాణీకులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. మండల ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు మోహనకృష్ణశాస్త్రి కృతజ్ఞతలు తెలిపారు. బళ్లిరి, హైదరాబాద్ దూర ప్రాంత ప్రయాణికులకు ఈ బస్సు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ

చినగంజాం: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో సోమవారం కుట్టు మిషన్ల పంపిణీ నిర్వహించారు. రోటరీ క్లబ్, తానా (అమెరికా) సంస్థల సంయుక్త సహకారంతో తానా ప్రతినిధి కొల్లా అశోక్‌బాబు చేతుల మీదగా 40 మంది పేద మహిళలకు మిషన్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 100 రోజుల శిక్షణను పూర్తి చేసుకున్న వారికి అందించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం సమన్వయకర్త రావి సత్యన్నారాయణ మాట్లాడుతు రోటరీ సేవలను గుర్తించి ఆర్థిక సహకారం అందించిన తానా వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఎస్ శ్రీనివాస రావు, కార్యదర్శి పీ సదానంధరెడ్డి, సభ్యులు ఉదయభాస్కర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి



వైఎస్సార్ సీపీలోకి చేరిన పూనూరు ఎస్సీ కాలనీ యువత



యడం బాలాజీని కలిసిన చింతపల్లిపాడు ఎస్సీ కాలనీవాసులు

- వైఎస్సా ర్ సీపీలోకి చేరిన 40 మంది యువకులు
- పార్టీలోకి ఆహ్వానించిన అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

యద్దనపూడి: వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా అందరూ కలసికట్టుగా పనిచేయాలని పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ పేర్కొన్నారు. మండలంలోని పూనూరు గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన 40 మంది యువకులు సోమవారం బాలాజీ సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతున్నందున ప్రజలు టీడీపీ, జనసేన పార్టీలను వీడనాడి వైఎస్సార్ సీపీలోకి చేరుతున్నారన్నారు. అలాగే పూనూరు సచివాలయం-2 కుచెందిన తెలగతోటి నరేష్, మేకా చిన్నబాబు, కట్టా జయంత్‌కుమార్ వలంటీర్ విధులకు రాజీనామా చేసి పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారిలో మేకా



నూతలపాడులో వైఎస్సార్ సీపీలోకి చేరిన టీడీపీ నాయకులతో బాలాజీ

శ్యాంబాబు, బొనిగల శేషుకుమార్, తెలగతోటి సునీల్, మేకా మార్కు, సునీల్, తదితరులు ఉన్నారు. మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన పలువురు నాయకులు , కార్యకర్తలు యడం బాలాజీని పార్టీ కార్యాలయంలో కలిసి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించి పార్టీ విజయానికి కృషి చేయాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు జంపాని కోటేశ్వరరావు, అట్లూరి దేవయ్య, అట్లూరి శ్యాంబాబు, ఐమాల జయరావు, బత్తుల జాన్ నెహ్రూ, తదితరులు ఉన్నారు.

35 కుటుంబాలు వైఎస్సార్ సీపీలోకి చేరిక

పర్చూరు (చినగంజాం): పర్చూరు మండలం నూతలపాడు గ్రామంలో 35 కుటుంబాలు పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ సమక్షంలో సోమవారం పార్టీలో చేరారు. ముస్లిం కాలనీకి చెందిన 15 కుటుంబాలు, బీసీ కాలనీలోని యాదవ సామాజిక వర్గానికి చెందిన 20 కుటుంబాలు పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో జడ నాగరాజు, జడ అప్పారావు, జడ పేరయ్య, జడా వాసుబాబు, జడ యలమంద, జడ సాంబశివుడు, జడ పోలురాజు, లంబు మల్లికార్జున, జి. వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, రాంబాబు, రవీంద్ర, నాగేశ్వరావు, ఆదియ్య, నూర్‌బాషా సలామ్, సన్నాయి బాజీ, శ్రీను, సిద్దసాహెబ్, బాబావలి, టైలర్‌బాజీ, అజయ్, నాగూర్‌బాబు, వెంకటసాహెబ్, నాగూర్ సాహెబ్, వెంకటేశ్వర్లు, జాహంగీర్, సాయికార్తీక్, షాహిద్ తదితరులు పార్టీలోకి చేరారు.

సంతమాగులూరులో టీడీపీకి వరుస షాక్‌లు



పార్టీలో చేరిన వారితో అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి

సంతమాగులూరు(అద్దంకి): సంతమాగులూరు మండలంలో టీడీపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. గతంలో వైఎస్సార్ సీపీకి పట్టున్న మండలంగా ఈ మండలానికి పేరుంది. ఈ మండలం నుంచి వైఎస్సార్ సీపీకి మంచి మెజార్టీకి వచ్చే అవకాశం ఉంది. దానికి మంరిత బలం చేకూరుస్తూ తాజాగా సోమవారం కొప్పరం పరిధిలోని నెహ్రూనగర్‌కు చెందిన సంఘం టీడీపీ నాయకులు సోమవారం ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారిని ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సారదంగా ఆహ్వానించి కండువాలు కప్పారు.

యానాదుల అభివృద్ధికి సహకారం



వెంకటేష్‌కు తమ మద్దతు తెలుపుతున్న యానాది సామాజికవర్గం నాయకులు

- వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం

చీరాల టౌన్: నియోజకవర్గంలో ఉన్న యానాది సామాజిక వర్గం అభివృద్ధికి తనవంతుగా సహకారం అందిస్తానని వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ హామీ ఇచ్చారు. సోమవారం మండలంలోని రామకృష్ణాపురంలో క్యాంపు కార్యాలయంలో వేటపాలెం మండలం రామన్నపేటలోని పలు యానాది సంఘం పెద్దలు వేటగిరి సంజీవ రావు, మరో 50 మంది యానాది సంఘం పెద్దలు వెంకటేష్‌ను కలిసి తమ మద్దతు ప్రకటించారు. మేలో జరిగే ఎన్నికల్లో తమ సామాజికవర్గం వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలవడంతో పాటుగా వెంకటేష్ గెలుపుకు తమవంతుగా సహకారం అందిస్తామన్నారు. ఈసందర్భంగా అభ్యర్థి వెంకటేష్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో అందరు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఈగ రమేష్, పాట్లూరి మహాలక్ష్మయ్య, కుందేటి మరటయ్య, చేవూరి శ్రీను, మేకల ఎలీషా, చేవూరి దుర్గమ్మ, కత్తి రాయుడు, చంద్రమ్మ, ఆదాము తదితరులు ఉన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు



చీరాలలో మార్చ్ చేస్తున్న పోలీసులు, బలగాలు



కొరిశపాడులో కవాతు నిర్వహిస్తున్న బలగాలు

చీరాల: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలని చీరాల టూటౌన్ సీఐ సోమశేఖర్ అన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం బీఎస్ఎఫ్ సిబ్బందితో టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాల్లో రూట్ మార్చ్ నిర్వహించారు. రామ్‌నగర్, ఆదినారాయణపురం, న్యూకాలనీలో రూట్ మార్చ్ నిర్వహించారు. అలానే వాహనాలును తనిఖీ చేశారు. అలానే ఆ ప్రాంత పరిధిలోని రౌడీషీటర్లకు వారి ఇంటి వద్దనే కౌన్సెలింగ్ నిర్వహించారు.

యద్దనపూడి: మండలంలోని పూనూరు, గన్నవరం, చిమటవారిపాలెం,మున్నంగివారిపాలెం, తనుబొద్దివారిపాలెం గ్రామాల్లో కేంద్రబలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. ఎస్సై జీవి చౌదరి ఆధ్వర్యంలో పోలీసుల కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాసరావు, సిబ్బంది టి. కుమార్, ఎమ్. శివకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటును సద్వినియోగం చేసుకోవాలి..

మేదరమెట్ల: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జరిగే పోలింగ్ సమయంలో వారి వారి ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో సద్వినియోగం చేసుకోవాలని కొరిశపాడు పోలీసులు సోమవారం కేంద్ర బలగాలతో మండలంలోని పలు గ్రామాల్లో కవాతును నిర్వహిస్తూ ప్రజలకు సూచించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

తాగునీటి చెరువులకు సాగర్ జలాలు



మాట్లాడుతున్న ఎంపీడీవో శివసుబ్రమణ్యం

యద్దనపూడి: వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు సాగర్ జలాలతో తాగునీటి చెరువులను పూర్తి స్థాయిలో నింపాలని ఎంపీడీఓ శివసుబ్రమణ్యం అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం తహశీల్దారు నాగరాజు అధ్యక్షతన పంచాయతీరాజ్ కార్యదర్శులు, వీఆర్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రెండురోజుల్లో మండలానికి సాగర్‌జలాలు వస్తున్న నేపత్యంలో చెరువులకు నీరు వచ్చే కాలువలను మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేయించాలని సూచించారు. విడుదల చేసిన సాగర్‌జలాలు తాగునీటి కోసం మాత్రమేనని రైతులు ఆ నీటి పంట పొలాలకు వినియోగించుకోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు విష్ణుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నేడు పంచాంగ శ్రవణం

జే.పంగులూరు: ఉగాధి పర్వదినం పురుస్కరించుకొని మండల పరిధిలోని చందలూరు గ్రామంలో నేడు పంచాంగ శ్రవణం జరపనున్నట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పంచాగ శ్రవణం గ్రామంలోని చెన్నకేశవస్వామి దేవస్థానం ప్రాంగణంలో సాయంత్రం 3 గంటలకు పంచాగ కర్త నందనవనం శ్రీనివాసరావు తెలుగు లెక్చరర్ హిందు కాలేజీ వారిచే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

సంక్షేమ పాలనకే ప్రజల పట్టం

- ఎన్నికల ప్రచారయాత్రలో యడం బాలాజీ



ఎన్నికల ప్రచారయాత్రలో పాల్గొన్న బాలాజీ

పర్చూరు (చినగంజాం): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమపాలనకే ఎన్నికల్లో ప్రజలు పట్టం కడతారని వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. సోమవారం మండలపరిధిలోని నూతలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారయాత్రలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందించామన్నారు. మరింత మేలు జరగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్‌విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిందితుడికి జైలు శిక్ష

అద్దంకి రూరల్: తొమ్మిది సంవత్సరాల క్రితం అద్దంకి స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదానికి కారకుడైన నిందితుడికి సోమవారం అద్దంకి ఎజేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి నూకతోటి ప్రియదర్శిని ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తు తీర్పు వెలవరించినట్లు సీఐ కృష్ణయ్య తెలిపారు. సీఐ వివరాల మేరకు.. 2015 సెప్టెంబర్‌లో మండలంలోని శింగరకొండ పాలెం గ్రామానికి చెందిన కంకణంపాటి కోటేశ్వరరావు (54) సరుకుల కోసం అద్దంకి వచ్చి తిరిగి తన బైకు మీద నామ్ రహదారిపై తన గ్రామానికి వెళ్తున్నాడు. బల్లికురవ మండలం సూరేపల్లి గ్రామానికి చెందిన నిందితుడు గుర్రాల రాములు ఆటోను అతివేగం నడుపుకుంటూ వచ్చి కోటేశ్వరరావు బైకును వెనకనుంచి ఢీకొట్టాడు. తీవ్ర గాయాలపాలైన కోటేశ్వరరావు మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై సీహెచ్ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి సాక్ష్యాధారాలతో నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. కేసు ట్రయిల్‌కు వచ్చినప్పటి నుంచి ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో కేసును ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నేరం రుజువు చేయటంతో కృషిచేసిన సీఐ కృష్ణయ్యకు ఏపీ జాకిర్ అహ్మద్, సహకరించిన సిబ్బందిని ఎస్పీ జిందాల్ అభినందించారు.

వాటర్ బెల్ సమయం తప్పనిసరి



వాటర్‌బెల్ సమయంలో మంచినీరు తాగుతున్న విద్యార్థులు



చీరాలలో నీళ్లు తాగుతున్న విద్యార్థినులు

కారంచేడు: విద్యాశాఖ అధికారులు వేసవి తాపం తట్టుకొనేలా విద్యార్థులు వడదెబ్బలకు గురవ్వకుండా ఉండేందుకు వాటర్‌బెల్స్‌కు సమయాలను కేటాయించిందని ఎంఈఓలు ఎంవీ సత్యన్నారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లులు అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవసరమైన తాగునీటిని అందించేందుకు వీలుగా వాటర్‌బెల్స్‌ను తప్పకుండా పాటించాలన్నారు. సోమవారం మండలంలోని కారంచేడు, యర్రంవారిపాలెం, నందిగుంటపాలెం ప్రాథమిక పాఠశాలలను వారు వాటర్‌బెల్స్ సమయాలను పరిశీలించారు. విద్యార్థులందరూ తప్పకుండా ఈసమయాల్లో తాగునీటిని తాగాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చీరాల అర్బన్: పాఠశాల తరగతి గదులలో ఉండే విద్యార్థులు వడగాలులకు డీహైడ్రేషన్‌కు లోనుకాకుండా ఉండేందుకు ప్రభుత్వం పాఠశాలలో వాటర్ బెల్స్‌ను మోగించాలని నిర్ణయించిందని పేరాల ఏఆర్ఎం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్‌రాజు సోమవారం తెలిపారు. ఉదయం 8.45 గంటలకు, 10.50 గంటలకు, 11.50 గంటలకు మూడు సార్లు వాటర్ బెల్ మోగిస్తారని ఆ సమయంలో ఐదు నిమిషాలు నీళ్లు తాగేందుకు బ్రేక్ ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి తప్పకుండా నీళ్లు తాగేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు.

అత్యవసర సర్వీసు ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్



వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌ఓ రవీంద్ర

పర్చూరు (చినగంజాం): నియోజకవర్గంలోని అత్యవసర సర్వీసు ఉద్యోగులు తప్పకుండా పోస్టల్ బ్యాలెట్ ద్వార ఓటు హక్కును వినియోగించుకోవాలని పర్చూరు రిటర్నింగ్ అధికారి, బాపట్ల ఆర్డీవో జీ రవీందర్ అన్నారు. సోమవారం పర్చూరు రెవెన్యూ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి అత్యవసర ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి శాఖ వారికి జిల్లాస్థాయిలో నోడల్ అధికారులను నియమించారన్నారు. వారి ద్వారా ఆథరైజ్ చేయబడిన వారికి ఈ అవకాశం ఉందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫారం-12 డీ పంపిణీ చేస్తామన్నారు. ఈ ఫారంలు ఆర్‌ఓ కార్యాలయంలో అందురు ఉద్యోగులు తప్పక ఓటును వినియోగించుకొనేందుకు డిపార్ట్‌మెంట్ అధికారులు సహకరించాలన్నారు. సమావేశంలో ఈఓఆర్‌ఓలు సీహెచ్ సుబ్బయ్య, మెహర్‌బాబు, ఫణీంద్రబాబు, ప్రమీల, వివిధ శాఖల ప్రతినిధులు హాజరయ్యారు.

సంక్షేమ పథకాలు అందని ఇళ్లు లేదు



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నరసింహారెడ్డి

అద్దంకి రూరల్: జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు అందని ఇళ్లులేదని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సోదరుడు నరసింహారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని 7వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలను తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ అందుతున్న పథకాలను తెలిపి సంతోషాన్ని వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వార్డులోని సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రూ 1.85 లక్షల నగదు స్వాధీనం



నగదు స్వాధీనం చేసుకుంటుంన్న ఎస్ఐ శ్రీనివాసరావు

చినగంజాం: చినగంజాం చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన తనిఖీల్లో రూ 1.85 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఆయ నందించిన సమాచారం మేరకు.. గిద్దలూరు నుంచి యాజిలి మిరపకాయలు కొనేందుకు వెళ్తున్నామని చెప్తున్న ముగ్గురు వ్యక్తుల నుంచి ఈ నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. గిద్దలూరుకు చెందిన చిలకా రామాంజనేయులు, సమ్మిట విజ్ఞాన్‌రెడ్డిలు బోలేరో వాహనంలో వస్తుండగా ఈ నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. వాహనం, నగదును సీజ్ చేశామన్నారు.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామా



పంగులూరులో ఎంపీడీవోకు రాజీనామా పత్రం అందజేస్తున్న వలంటీర్లు



అద్దంకిలో పదవులకు రాజీనామా చేసిన వలంటీర్లు

జే.పంగులూరు: ప్రజలకు సేవలందిస్తున్న వలంటీర్ల రాజీనామాలు మూకుమ్మడిగా సాగుతున్నాయి. మండల పరిధిలోని తూర్పు తక్కెళ్లపాడు వలంటీర్లు 5, కల్లంవారిపాలెం 4, నార్నేవారిపాలెం వలంటీర్లు 7 మంది సోమవారం వారి వలంటీర్ల పనికి రాజీనామ చేశారు. ఈమేరకు సోమవారం వలంటీర్లు ఎంపీడీఓ మాధ్యూబాబుకు రాజీనామ పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.

అద్దంకి: మండలంలోని మేదేపల్లి గ్రామానికి చెందిన 9 మంది వలంటీర్లు తమ పదవులకు స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ సేవలకు టీడీపీ వక్రభాష్యం చెప్పి పింఛన్లు పంపిణీ చేయకుండా అడ్డుకుందన్నారు.



అరటి పండ్ల పూజలో శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి

ప్రసన్నాంజనేయస్వామికి అరటి పండ్లతో పూజ

అద్దంకి రూరల్: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా సోమవారం అరటిపండ్లతో ప్రత్యేకపూజా కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఉదయం స్వామివారి అభిషేకం, అలంకరణ తదుపరి వేదపండితులు, ఉభయదాతలు దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ధ్వజస్తంభం వద్ద నారీకేళాలను సమర్పించారు. అనంతరం స్వామివారికి 11 ఆవృత్తాలుగా అరటి పండ్లతో పూజ నిర్వహించారు. దేవస్థాన సహాయ కమిషనర్ టి. సుభద్ర కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.